క్లుప్తంగా

నేడు రెండు గ్రామాల్లో 'విప్పర్తి' ప్రచారం

పి.గన్నవరం: మండలంలోని నాగుల్లంక, కె.ముంజవరం గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల శాఖ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి నాగుల్లంక, మధ్యాహ్నం 3 గంటల నుంచి కె.ముంజవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



పి.గన్నవరంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం

పి.గన్నవరం: దివంగత నాయకుడు, గ్రామానికి చెందిన యర్రంశెట్టి రాజారావు (రాజబాబు) జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బాబీ శనివారం స్థానిక టింబర్ డిపో వద్ద మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నల్లా పెదకాపు, కొండా భాస్కరరావు, రావూరి సత్యనారాయణ, శేరు శ్రీనుబాబు, ఎస్వీ కృష్ణ, అడ్డగళ్ళ పుల్లారావు, డి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మంచినీటి ట్యాంకర్లు ప్రారంభం

సఖినేటిపల్లి: రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న దీప్తి ఎడ్యుకేషనల్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఓఎన్జీసీ సహకారంతో మండలంలో తీర ప్రాంతాలైన తొమ్మిది గ్రామాలకు ఉచిత మంచినీటి సరఫరాను ట్యాంకర్లు ద్వారా ప్రారంభించారు. దీనికి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు ఎంవీ బాపామణి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

వైఎస్సార్ సీపీలో కందుల చేరిక

సఖినేటిపల్లి: గుడిమూల మాజీ సర్పంచ్ కందుల సూరిబాబు శనివారం రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయనకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంపన బుజ్జిరాజు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ దెందుకూరి శ్రీహరిరాజు, నాయకులు సరెళ్ల విజయ్ ప్రసాద్, కోన ప్రభాకర్, గుబ్బల వేణు, నీలయ్యబాబు, మోకా చింటూ పాల్గొన్నారు.

పతికి మద్దతుగా సతి ఎన్నికల ప్రచారం



పెదపట్నంలంకలో ఎన్నికల ప్రచారంలో విప్పర్తి సతీమణి అంజలి, కోడలు జమీమా

మామిడికుదురు: పి.గన్నవరం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావుకు మద్దతుగా ఆయన సతీమణి అంజలి, కోడలు జమీమా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెదపట్నంలంకలో ఇంటింటికీ తిరిగి నమూనా ఈవీఎం ద్వారా ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. నిరంతరం ప్రజల కోసం కష్టపడే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందన్నారు. ప్రతిపక్షాల తరహాలో మాయ మాటలు చెప్పడం, మోసం చేయడం జగన్ లక్షణం కాదని అన్నారు. పారదర్శక పాలనకు నిదర్శనంగా నిలిచిన జగన్‌కు ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి వేణుగోపాలరావు, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావుకు ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, నగరం ఏఎంసీ వైస్ చైర్మన్ కొమ్ముల సత్యామణి, పార్టీ నేతలు జోగి రామకృష్ణ, రాయుడు ఆనంద్, కొమ్ముల సూరిబాబు, విప్పర్తి నాగేశ్వరరావు, ఆకుమర్తి శ్రీను పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం



జగ్గిరెడ్డికి గజమాల వేసిన కార్యకర్తలు

ఆత్రేయపురం: మండలంలోని మెర్లపాలెం, వాడపల్లి, లొల్ల గ్రామాల్లో కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా ప్రతి గడపకు అందించామన్నారు. గత పాలకులా ప్రజలను మోసం చేయకుండా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించామని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరలా అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోవడం జగనన్న నైజం

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రాపాక, జగ్గిరెడ్డి
- గంటి గ్రామంలో విస్తృత ప్రచారం



గంటి పల్లిపాలెంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రాపాక, జగ్గిరెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్తులు

కొత్తపేట: గడచిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, చెప్పిన మాట నిలబెట్టుకోవడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నైజమని అమలాపురం పార్లమెంటు, కొత్తపేట అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థులు రాపాక వరప్రసాద్, చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని గంటిలో వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఆయా గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ముందుగానే బైక్‌లతో ఈతకోట-పి.గన్నవరం ప్రధాన రహదారిలో పల్లిపాలెం రోడ్డు వద్దకు చేరుకున్నారు. రాపాక, జగ్గిరెడ్డి అక్కడికి రాగానే ఘనస్వాగతం పలికారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు. ప్రచారంలో పార్టీ శ్రేణులే కాకుండా ప్రజల నుంచి అఖండ ఆదరణ లభించింది. ప్రధాన గ్రామాల్లోని రోడ్లలో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించగా, పక్క రోడ్లలో బైక్‌పైన, పాదయాత్ర ద్వారా ప్రజలకు జగ్గిరెడ్డి అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లు పార్టీ రహితంగా పథకాలు అమలు చేసి, సుపరిపాలన సాగించడంతో ప్రతి కుటుంబంలో లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి ఇక్కడ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తద్వారా జగన్‌కు మళ్లీ ముఖ్యమంత్రి పట్టం కట్టాలని కోరారు. ప్రచారంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, సర్పంచ్ సాగి బంగార్రాజు, ఎంపీటీసీ ముళ్ల జనార్దనరావు, మట్టపర్తి వెంకట్రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు భూపతిరాజు సత్యనారాయణరాజు, పోలుమాటి అంజనీకుమారి, యడ్ల కృష్ణమూర్తి, గొల్లపల్లి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్డుతో చంద్రబాబు మోసాలు

మాజీ మంత్రి గొల్లపల్లి



కడలి సెంటరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన గొల్లపల్లి, రాజేశ్వరిదేవి

రాజోలు: బీసీ కార్డుతో చంద్రబాబు గత కొన్నేళ్లుగా బీసీలను మోసగిస్తూనే వచ్చారని మాజీ మంత్రి, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శనివారం కడలి సెంటరులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొల్లపల్లి మాట్లాడుతూ అంబేడ్కర్ ఎంతో ముందుచూపుతో దళిత, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల కోసం రాజ్యాంగంలో అనేక సామాజిక అంశాలను పొందుపర్చారన్నారు. అన్ని వర్గాలు ఆర్థికంగా, సమాజంలో గౌరవప్రదంగా జీవనం సాగించే విధంగా రిజర్వేషన్ కల్పించారన్నారు. అతి సామాన్యులకు రాజ్యాంగపరమైన పదవులు ఇచ్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికి ఎంతో గౌరవం ఇచ్చారన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీసీలకు అత్యధికంగా సీట్లు కేటాయించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. చంద్రబాబు గతం నుంచి బీసీలను కేవలం పల్లకీ మోసే బోయలుగానే చూస్తే సీఎం జగన్ బీసీలను పల్లకీలో కూర్చోబెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలంతా కలసికట్టుగా మళ్లీ సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని విజయపథంలో నిలపాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ మట్టా శైలజ, సర్పంచ్ చొప్పల గుణనాథ్, పార్టీ నాయకులు కంచర్ల శేఖర్, బీసీ నాయకులు చెల్లుబోయిన రాంబాబు, గుబ్బల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

డేవిడ్ మృతి పార్టీకి తీరని లోటు

నివాళులర్పించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



ఆలమూరులో డేవిడ్ మృతదేహానికి ఘన నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు: వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తాళ్ల డేవిడ్ (65) మృతి తనకు వ్యక్తిగతంగా, పార్టీకి తీరని లోటని కొత్తపేట ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలమూరులో పాల్గొన్న డేవిడ్ తీవ్ర అస్వస్థతకు గురై రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆస్పత్రిలో శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి శనివారం డేవిడ్ నివాసానికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం డేవిడ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డేవిడ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తన గెలుపే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న డేవిడ్ మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్ర వైఎస్సార్ సీపీ సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, సర్పంచ్ నేలపూడి లావణ్య, ఉప సర్పంచ్ చల్లా సీతామహాలక్ష్మి, వీఆర్ఓ టి.అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన త్రైత సిద్ధాంత భక్తులు



కేలండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు

మలికిపురం: రాజోలు నియోజకవర్గానికి చెందిన త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీలో చేరారు. మండలంలోని కత్తిమండలో ఎమ్మెల్యే, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు సమక్షంలో వీరంతా పార్టీలో చేరి మద్దతు తెలిపారు. రాపాక మాట్లాడుతూ త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీలోకి రావడం శుభదాయకం అన్నారు. ఈ సందర్భంగా తెలుగు తిథులతో ఆంగ్లంలో రూపొందించిన కేలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-మామిడికుదురు కమిటీ అధ్యక్షుడు, మలికిపురం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామాలు



అంతర్వేదిపాలెంలో మూకుమ్మడి రాజీనామాలు చేసిన వలంటీర్లతో ప్రజాప్రతినిధులు, నాయకులు

సఖినేటిపల్లి: మండలంలోని అంతర్వేదిపాలెంలోని గ్రామ సచివాలయ వలంటీర్లు 25 మంది తమ ఉద్యోగాలకు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి వారు అందజేశారు. అనంతరం వారు ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ జగన్ కోసం సిద్ధం పేరుతో ప్రారంభించిన కార్యక్రమంలో తామంతా భాగస్వాములవుతున్నట్టు ప్రకటించారు. పార్టీ రాజోలు అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావులకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తులపై వేసి గెలిపించాలని కోరతామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, సర్పంచ్ నల్లి లీలావతి తదితరులు వారిని అభినందించారు.

అంబాజీపేట: పుల్లేటికుర్రు 1, 2 సచివాలయాలకు చెందిన వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా ప్రతాలను పంచాయతీ కార్యదర్శి వీవీ రమణకు అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

లూటుకుర్రు, మొగలికుదురులో 32 మంది

మామిడికుదురు: లూటుకుర్రు, మొగలికుదురు గ్రామాలకు చెందిన 32 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. మొగలికుదురుకు చెందిన 21 మంది, లూటుకుర్రుకు చెందిన 11 మంది వెరసి 32 మంది వలంటీర్లు రాజీనామా చేసి వాటిని ఆయా పంచాయతీల కార్యదర్శులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామన్నారు.

సంక్షేమ పథకాలు.. విజయానికి సోపానాలు

బైక్ ర్యాలీకి తరలి వచ్చిన కార్యకర్తలు



వేగివారిపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న గొల్లపల్లి సూర్యారావు

రాజోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు రాబోయే ఎన్నికల్లో విజయానికి సోపానాలుగా నిలుస్తాయని రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శనివారం పల్లెపల్లెకు గొల్లపల్లి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేగివారిపాలెం, కడలి, పొన్నమండ, కాట్రేనిపాడు, మెరకపాలెం, ములికిపల్లి, కూనవరం, చింతలపల్లి గ్రామాల్లో చేపట్టిన మోటార్ సైకిల్ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత వేగివారిపాలెంలో ర్యాలీని గొల్లపల్లి సూర్యారావు ప్రారంభించారు. వేగివారిపాలెం, కడలి గ్రామాల్లో పలువురు మహిళలు గొల్లపల్లికి హారతులు పట్టారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా సీఎం జగన్ అమలు చేశారన్నారు. వ్యవసాయం, విద్య, వైద్య సేవలు గ్రామస్థాయిలో అందించేందుకు సచివాలయ, రైతు భరోసా, హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లను అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, జెడ్పీటీసీ మట్టా శైలజ, సూర్యబలిజ డైరెక్టర్ ఏస్తేరు రాణి, సర్పంచ్‌లు పప్పొప్పుల వెంకటలక్ష్మి, చొప్పల గుణనాథ్, మట్టా ప్రసన్నకుమారి, పార్టీ నాయకులు కంచర్ల శేఖర్, తెన్నేటి కిషోర్, గుబ్బల మనోహర్, చెల్లుబోయిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మండుటెండలో పింఛన్ కష్టాలు

బ్యాంకుల్లో లబ్ధిదారుల రద్దీ



అంబాజీపేట యూనియన్ బ్యాంకులో పింఛన్ కోసం నిరీక్షిస్తున్న వృద్ధులు, దివ్యాంగులు

అంబాజీపేట: ఎండకు పండుటాకులు అల్లాడుతున్నాయి. వలంటీర్లపై అక్కసుతో ప్రతిపక్షాల ప్రోద్బలంతో కొందరు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించడంతో వలంటీర్లు పింఛన్ల పంపిణీకి దూరంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. మండలంలో 9436 మంది పింఛనుదారులు ఉన్నారు. వీరిలో 50 శాతం వరకు బ్యాంకు ఖాతాల్లో పింఛన్ సొమ్ములను జమ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఈ నెల పింఛన్లను బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో అవ్వాతాతలు అంబాజీపేట, పుల్లేటికుర్రు, ముక్కామల, నేదునూరు గ్రామాల్లో ఉన్న బ్యాంకులు, పోస్టాఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గురువారం నుంచి శనివారం వరకు బ్యాంకుల వద్దకు వెళ్లి అవ్వాతాతలు పింఛన్లు జమ అయ్యాయో లేదో చూసుకోవడానికే గంటలు తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. జమ కాలేందంటే కొందరు పోస్టాఫీసుకు వెళ్లి ఖాతా చూసుకుంటున్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయిన పింఛను తీసుకునేందుకు అవ్వాతాతలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. పింఛన్ సొమ్ముల కోసం బ్యాంకులకు వెళ్లిన వారిలో సగానికిపైగా పింఛన్‌దారులకు ఖాతా మనుగడలో లేదని డబ్బుని తీసుకునేందుకు ఇబ్బందులు ఉన్నాయని వారం రోజులకు పైగా పడుతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో అవ్వాతాతలు కాళ్లీడ్చుకుంటూ మండుటెండల్లో బ్యాంకుల నుంచి వెనుదిరుగుతున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ఫ్యాన్



అయినవిల్లిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు

అయినవిల్లి: ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తు ముందంజలో దూసుకుపోతుందని, అందుకు రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధేనని పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. శనివారం అయినవిల్లి, నల్లచెరువు గ్రామాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావుకు అడుగడుగునా మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. వారు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ఉత్త మోసమని రాష్ట్ర ప్రజలు గ్రహించారన్నారు. అసలు అమలు చేసే స్థితిలో లేని విధంగా వారి పథకాలు తెటతెల్లమవుతున్నాయన్నారు. ప్రజలను ఇంకెన్నాళ్లు మోసం చేద్దామనుకుంటున్నారని కూటమిని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు నేలపూడి స్టాలిన్‌బాబు, నంబూరి వెంకటరమణరాజు, కాకిలేటి శ్రీనివాస్, పేరిచర్ల గణపతిరాజు, రావూరి వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

పి.గన్నవరం: ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. మండలంలో జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ముంగండ జెడ్పీ హైస్కూల్, పండితరాయల భవనంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పి.గన్నవరం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి మంచి శిక్షణ ఇచ్చారని ఆర్ఓను ఎ.శ్రీరామచంద్రమూర్తిని కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించారు. ఆయన వెంట ఏఆర్ఓ షేక్ హుస్సేన్, డీటీ దేవళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.